నమస్తే తెలంగాణ CLASSIFIED

TOURS & TRAVELS

★మహాదేవ టూర్స్: 6th నవంబర్-కార్తీక మాసంలో కాశీ+12 క్షేత్రాలు. Ac Bus 20 స్లీపర్+20 సిట్టింగ్ 15 రోజులు. చార్‌ధాం 20th, సెప్టెంబర్ 3rd Ac. సంప్రదించండి: 9676637578. NT-339536

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

Cell: 91827 77571

బాలల రక్షణకు హెల్ప్ డెస్క్

కలెక్టరేట్, జూలై 12 : జిల్లాలోని 18 ఏళ్ల లోపు బాలల రక్షణకు ప్రత్యేక హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశారు. కలెక్టర్ పమేలా సత్పతి చొరవతో జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న బాల రక్షభవన్‌లో దీనిని నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేశారు. తప్పిపోయిన బాలలు, బాల కార్మికులు, వేధింపులకు గురయ్యే చిన్నారులు, బాల్య వివాహాలు, మత్తు పదార్థాలు వినియోగించే బాలలు, నిరాశ్రయులు, అనాథ బాలల గురించి తెలిసిన వారు 9490881098 నంబరుకు ఫోన్ చేసి సమాచారం అందిస్తే, అవసరమైన సాయం అందజేయనున్నట్లు సంక్షేమ అధికారి సరస్వతి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు.

పలువురు అధికారులకు చార్జ్ మెమో

కార్పొరేషన్, జూలై 12 : కరీంనగర్ సంస్థ పనిచేస్తున్న పలు విభాగాల అధికారులకు కమిషనర్ చార్జ్ మెమో జారీ చేస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. వల్లంపహాడ్ ప్రాంతంలో ఇంటి నంబర్ల కేటాయింపుపై ఆర్వో ఆంజనేయులు, ఆర్ఐ రషీద్‌కు చార్జిమెమో జారీ చేశారు. అలాగే కశ్మీర్‌గడ్డ రైతు బజార్‌లో స్క్రాప్ తరలింపు విషయంలోనూ అప్పటి డీఈ మసూద్ అలీకి చార్జ్ మెమో ఇచ్చారు. వీరితో పాటు రెండు నెలలుగా సెలవుల్లో కొనసాగుతున్న టౌన్ ప్లానింగ్ డీసీపీ సుభాష్‌ను యథాస్థానానికి సరెండర్ చేస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు.

హుండీ లెక్కింపు

ఇల్లందకుంట, జూలై 12: మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో శుక్రవారం రెండు నెలలకు సంబంధించిన హుండీ లెక్కింపు నిర్వహించారు. భక్తుల కానుకల రూపంలో హుండీ ద్వారా రూ. 7,23,433 సమకూరినట్లు ఈవో సుధాకర్ చెప్పారు. ఈ లెక్కింపులో జిల్లా దేవాలయ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

సామాజిక వేత్త ఔదార్యం

చిగురుమామిడి, జూలై 12: ఉల్లంపల్లి గ్రామానికి చెందిన గాజుల రఘు క్యాన్సర్ వ్యాధితో మృతి చెందగా, బాధిత కుటుంబానికి గ్రామానికి చెందిన సామాజిక వేత్త సుధగోని శ్రీనివాస్ ఆర్థిక సాయం అందించి ఔదార్యాన్ని చాటారు. వాట్సాప్, సోషల్ మీడియా ద్వారా స్నేహితులు, దాతల నుంచి రూ.2.50 లక్షల విరాళాలు సేకరించి, రఘు ఇద్దరు పిల్లల పేరిట బ్యాంకులో ఖాతా తెరిచి జమ చేశారు. శుక్రవారం పాసుబుక్కును రఘు తల్లిదండ్రులు, భార్య రజితకు అందజేశారు. అనంతరం సామాజికవేత్త శ్రీనివాస్ మాట్లాడుతూ, ఆపదలో ఉన్న వారికి తోచినంత సాయం చేయడం మానవ ధర్మమన్నారు. తనకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు.

సమస్యల పరిష్కారానికే శుక్రవారం సభ

కొత్తపల్లి మండలం మల్కాపూర్ గ్రామంలో మాట్లాడుతున్న కలెక్టర్ పమేలా సత్పతి

- మహిళలు హెల్తీ ఫుడ్ తీసుకోవాలి
- మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే ఆ ఇల్లు బాగుంటుంది
- కలెక్టర్ పమేలా సత్పతి
- మల్కాపూర్ గ్రామంలో 'శుక్రవారం సభ'కు శ్రీకారం

కొత్తపల్లి, జూలై 12: మహిళల సమస్యల పరిష్కారానికే అంగన్‌వాడీ కేంద్రాల్లో శుక్రవారం సభకు శ్రీకారం చుట్టామని కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. మహిళల ఆరోగ్యం, భద్రతతో పాటు సమస్యల పరిష్కారానికి ఇందులో ప్రాధాన్యమిస్తామని తెలిపారు. శుక్రవారం కొత్తపల్లి మండలం మల్కాపూర్ గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం సభ కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ, మహిళలు కుటుంబం కోసం ప్రతి రోజూ హెల్తీ ఫుడ్ తీసుకోవాలని సూచించారు. మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే ఆ ఇల్లు బాగుంటుంది, ఆ జిల్లా బాగుంటుందని పేర్కొన్నారు. మహిళల ఆరోగ్య భద్రతతో పాటు వారి సమస్యల పరిష్కారానికి శుక్రవారం సభ వేదికగా నిలుస్తుందని తెలిపారు. చిన్నారులు మహిళల సంపూర్ణ ఆరోగ్యానికి ఈ కార్యక్రమం ఎంతో దోహదపడుతుందని చెప్పా రు. గర్భిణులకు సాధారణ ప్రసవాలు జరిగేలా యోగాతోపాటు సరైన సూచనలు, సలహాలు వైద్య సిబ్బంది అందిస్తారని తెలిపారు. సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, జిల్లా వైద్యాధికారి సుజాత, ఎంపీడీవో ప్రభు, సీడీపీవో ఉమారాణి, చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 జిల్లా కో ఆర్డినేటర్ సంపత్, మహిళా శక్తి కో ఆర్డినేటర్ శ్రీలత, పాఠశాల హెచ్ఎం జ్యోతి, సూపర్ వైజర్ అరుణ, టీచర్స్, వైద్య సిబ్బంది, అంగన్వాడీ టీచర్స్ ఆశవర్కర్స్, మహిళలు పాల్గొన్నారు.

జిల్లా వ్యాప్తంగా..

కలెక్టరేట్/ వీణవంక/ చిగురుమామిడి/ రామడుగు/ గంగాధర/ కరీంనగర్ రూరల్/ మానకొండూర్ రూరల్/ తిమ్మాపూర్ రూరల్/ శంకరపట్నం/ గన్నేరువరం, జూలై 12: కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా అంగన్‌వాడీ కేంద్రాల్లో శుక్రవారం సభ కార్యక్రమం నిర్వహించారు. దీనికి ఆయా మండలాల ప్రత్యేకాధికారులు, వైద్యులు హాజరై గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు అందించాల్సిన పౌష్టికాహారం, ఆరోగ్య సంరక్షణకు పాటించాల్సిన జాగ్రత్తలు వివరించారు. నగరంలోని గాంధీరోడ్‌లో గల కార్ఖానాగడ్డ 1 అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన శుక్రవారం సభలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ కె.రాజమణి పాల్గొని మాట్లాడుతూ, చిన్నారులు, మహిళల సంపూర్ణ ఆరోగ్యానికి ఈ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. సీజనల్ వ్యాధులు, స్త్రీలల్లో ఎదురయ్యే శారీరక వ్యాధుల నివారణ కోసం తీసుకోవాల్సిన చర్యలపై ఏఎన్ఎం సమీనా వివరించారు. అనంతరం ప్రీస్కూల్ ప్రోగ్రాంలో భాగంగా రెడ్ కలర్‌పై ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. సమావేశంలో అంగన్‌వాడీ టీచర్ నయీమున్నీసా బేగం, ఆశ కార్యకర్త సదాలక్ష్మి, కె.వరలక్ష్మి, పి.అనిత, గర్భిణులు, బాలింతలు, తల్లులు, ఆరేళ్లలోపు పిల్లలు పాల్గొన్నారు. నగరంలోని కోతిరాంపూర్-2 అంగన్‌వాడీ సెంటర్‌లో నిర్వహించిన శుక్రవారం సభ కార్యక్రమంలో పాల్గొన్న డిప్యూటీ డీఎంహెచ్‌వో డా.జువేరియా, పిల్లల బరువు, వారికి అందించే పోషకాహారంపై అవగాహన కల్పించారు. వైద్యుడు డా.సాయిప్రసాద్.. వయసుకు తగ్గ ఎత్తు లేని పిల్లలను గుర్తించి, వారికి సరైన పోషకాహారం అందించే విధానంపై వివరించారు. కార్యక్రమంలో మెప్మా ఐబీ శ్రీవాణి, టీఎంసీ అనిత, సీవో దీప, అంజలి, సూపర్‌వైజర్ విజయ, ఏఎన్ఎం స్రవంతి, అంగన్‌వాడీ టీచర్లు కె.శ్యామల, 9వ డివిజన్ పరిధిలోని పిల్లల తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

కార్ఖానాగడ్డ 1 అంగన్‌వాడీ కేంద్రంలో ప్రీస్కూల్ సిలబస్‌పై వివరిస్తున్న సూపర్‌వైజర్ రాజమణి

విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగొద్దు

- ఎన్‌పీడీసీఎల్ సీఎండీ వరుణ్‌రెడ్డి

హుజూరాబాద్ రూరల్, జూలై 12: వినియోగదారులకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగకుండా చూడాలని ఎన్‌పీడీసీఎల్ సీఎండీ వరుణ్‌రెడ్డి సూచించారు. శుక్రవారం మండలంలోని పెద్దపాపయ్యపల్లి సబ్ స్టేషన్, హుజూరాబాద్ పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న సబ్‌స్టేషన్ స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. కాగా, హుజూరాబాద్ డివిజన్‌లో ప్రతి రోజూ విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతున్నదని తన దృష్టికి వచ్చిందని.. మరోసారి ఫిర్యాదు వస్తే కఠిన చర్యలు తప్పవని సీఎండీ హెచ్చరించినట్లు తెలిసింది.

వీణవంక: చల్లూరులోని పల్లె ప్రకృతివనంలో మొక్కను నాటుతున్న ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి

తెలంగాణ హరితహారం దేశానికే ఆదర్శం

- ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి

వీణవంక/ ఇల్లందకుంట/ హుజూరాబాద్ రూరల్, జూలై 12: తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన హరితహారంతో తెలంగాణ రాష్ట్రం పచ్చదనంలో దేశానికే ఆదర్శంగా నిలిచిందని ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి అన్నారు. శుక్రవారం వీణవంక మండలం చల్లూరు, ఇల్లందకుంట, హుజూరాబాద్ మండలం తుమ్మనపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన వనమహోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి మొక్కలు నాటి, నీళ్లు పోశారు. ఈ సందర్భంగా ఆయా చోట్ల ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాష్ట్రంలో వర్షాలు బాగా కురువాలని, పంటలు బాగా పండాలని హరితహారం పేరుతో కోట్లాది మొక్కలు నాటించిన ఘనత కేసీఆర్‌దని కొనియాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా హరితహారాన్ని చేపట్టడం సంతోషించదగిన విషయమని, రాజకీయాలకు అతీతంగా ఇలానే అద్భుతంగా కొనసాగించాలని కోరారు. గ్రామాల్లో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని పిలుపునిచ్చారు. ఆయా కార్యక్రమాల్లో హుజూరాబాద్‌లో ఆర్డీవో రమేశ్, ఎంపీడీవో సునీత, డీఎఫ్‌వో రాజేశ్వర్‌రావు, సెక్షన్ అధికారి సౌమ్య, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, మాజీ సర్పంచ్ గూడూరి ప్రతాప్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ రాజేశ్వరావు, జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ రాజేశ్వర్‌రావు, వీణవంకలో మాజీ ఎంపీపీ ముసిపట్ల రేణుక-తిరుపతిరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ మావురపు విజయభాస్కర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బాలకిషన్‌రావు, ఎంపీడీవో శ్రీధర్, ఎంపీవో ప్రభాకర్, ఏపీవో స్వామి, మాజీ ఎంపీటీసీ తాండ్ర శంకర్, నాయకులు పొదిల రమేశ్, ఎలవేన మల్లయ్య, శ్రీనివాస్, తిరుపతి, ఫసియొద్దీన్, పంచాయతీ కార్యదర్శి సంజీవ్, ఇల్లందకుంటలో ఎంపీడీవో పుల్లయ్య, పీఏసీఎస్ వైస్ చైర్మన్ కందాల కొమురెల్లి, ఏవో రజిత, మిషన్ భగీరథ ఏఈ దివ్య, ఎంపీవో వెంకటేశ్వర్లు, ఏపీవో రవికుమార్, ఏపీఎం రమాదేవి, జమ్మికుంట మాజీ మున్సిపల్ చైర్మన్ రామస్వామి, మాజీ ఎంపీటీసీలు కుమార్, రాంస్వరణ్‌రెడ్డి, నాయకులు మర్రి శ్రీనివాస్‌రెడ్డి, వెంకటేశ్, రాంరెడ్డి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

జాతీయ కరాటే పోటీల బ్రోచర్ ఆవిష్కరణ

పోటీల బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి సంజయ్

కొత్తపల్లి, జూలై 12 : జిల్లా కేంద్రంలోని రాజశ్రీ గార్డెన్స్‌లో ఆగస్టు 4న నిర్వహించనున్న గౌరు నారాయణరెడ్డి మెమోరియల్ జాతీయ కరాటే పోటీల బ్రోచర్‌ను కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ నగరంలోని కార్యాలయంలో శుక్రవారం ఆవిష్కరించారు. జిల్లా కేంద్రంలో జాతీయ కరాటే పోటీలు నిర్వహించడంపై పోటీల నిర్వాహకుడు గౌరు రాజిరెడ్డిని ఈ సందర్భంగా అభినందించారు. పోటీలు విజయవంతం కావాలని ఆకాంక్షించారు. కరాటే పోటీల బ్రోచర్ ఆవిష్కరణ కార్యక్రమంలో సీనియర్ కరాటే మాస్టర్ వసంత్ కుమార్, రాష్ట్ర కరాటే అసోసియేషన్ అధ్యక్షుడు ఈ శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు మాడుగుల ప్రవీణ్, కార్పొరేటర్ రాపర్తి ప్రసాద్ పాల్గొన్నారు.

ఉపకారవేతనాలకు దరఖాస్తు చేసుకోవాలి

కలెక్టరేట్, జూలై 12 : న్యాయ విద్యనభ్యసించే జిల్లాలోని షెడ్యూల్డ్ కులాలకు చెందిన విద్యార్థులు 2024-25 విద్యా సంవత్సరానికి ఉపకార వేతనం మంజూరు కోసం దరఖాస్తు చేసుకోవాలని షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉప సంచాలకుడు హమీద్ తెలిపారు. తమ దరఖాస్తులను htpps:// telanganaepass.cgg.gov.in వెబ్‌సైట్‌లో నమోదు చేసుకునేందుకు ఈనెల 31 వరకు తుది అవకాశం కల్పిస్తున్నట్లు శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

'హామీలు విస్మరించిన సీఎం రేవంత్'

కలెక్టరేట్, జూలై 12 : తెలంగాణ ఉద్యమకారుల కుటుంబాలను ఆదుకుంటామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వాటిని విస్మరిస్తున్నారని తెలంగాణ మేధావుల ఫోరం జిల్లా కన్వీనర్ దయాల ఓంప్రసాద్ అన్నారు. శుక్రవారం నగరంలోని ఆ సంఘం జిల్లా కార్యాలయంలో నిర్వహించిన ఉద్యమకారుడు అవినాష్ వర్ధంతి సభలో ఆయన పాల్గొని మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి వారికి పెన్షన్, ఇంటి స్థలం మంజూరు చేస్తామంటూ అట్టహాసంగా వివరాలు సేకరించిన రాష్ట్ర ప్రభుత్వం ఆరు నెలలు గడిచినా, కార్యాచరణ రూపొందించకపోవడం శోచనీయమన్నారు. అనంతరం నగరంలోని ప్రభుత్వ వృద్ధాశ్రమం, అనాథాశ్రమం, అంధుల పాఠశాలలో పండ్లు, పాల వితరణ చేశారు. పలువురికి దుస్తులు పంపిణీ చేశారు. ఆయాచోట్ల నిర్వహించిన కార్యక్రమాల్లో ఫోరం ప్రతినిధులు గొడిశాల రమేశ్, తుమ్మల సురేందర్‌రెడ్డి, పీఎస్‌రాజు, కె.శ్రీనివాస్, రంగు రాములు, పల్లె మల్లయ్య, బుచ్చిరాజం, సావుల వెంకటేశ్వర్లు, రజినీకాంత్ రజక తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ తల్లి విగ్రహాన్ని వెంటనే ఏర్పాటు చేయాలి

కార్పొరేషన్, జూలై 12: నగరంలో వన్ టౌన్ ఎదురుగా తెలంగాణ ఉద్యమకారుల ఆధ్వర్యంలో నెలకొల్పిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని జంక్షన్ అభివృద్ధి పేరుతో తొలగించిన అధికారులు వెంటనే తిరిగి ఏర్పాటు చేయాలని బీఆర్ఎస్ నాయకుడు హరిప్రసాద్ ఒక ప్రకటనలో కోరారు. తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేయకపోతే ఉద్యమం తప్పదని హెచ్చరించారు. తెలంగాణ తల్లి విగ్రహాన్ని యథాస్థానంలో తిరిగి ఏర్పాటు చేయాలని స్థానిక నాయకుడు సోహన్ సింగ్ శుక్రవారం నగర కమిషనర్ ప్రఫుల్ దేశాయ్‌కి వినతిపత్రం అందజేశారు.

అర్బన్ బ్యాంకు నూతన బాడీ నియామకం

కార్పొరేషన్, జూలై 12: కరీంనగర్ కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు నూతన కమిటీని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ బ్యాంకుకు ఎన్నికలు జరుగాల్సి ఉండగా వివిధ కారణాలతో వాయిదా పడుతూ వస్తున్నాయి. కాగా, వచ్చే ఆరు నెలల కోసం ఈ నూతన కమిటీని నియమించినట్లు ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొన్నది. కమిటీ చైర్మన్‌గా అడిషనల్ కలెక్టర్, సభ్యులుగా జిల్లా కో ఆపరేటివ్ అధికారి, గడ్డం విలాస్‌రెడ్డి, మడుపు మోహన్, ముక్క భాస్కర్, బీరం ఆంజనేయులు, మహ్మద్ ఖలీం ఖాన్, రేగొండ సందీప్, ముల లక్ష్మి, విద్యాసాగర్, ఈ లక్ష్మణ్‌రాజు, ఎండీ సిమీఓద్దీన్, ఎం.రవీందర్‌ను నియమించారు.

25న కామధేను సూపర్‌బజార్ కార్యవర్గ ఎన్నికలు

కలెక్టరేట్/విద్యానగర్, జూలై 12 : నగరంలోని మార్కెట్ రోడ్ వేంకటేశ్వర స్వామి ఆలయ సమీపంలో గల కామధేను సూపర్‌బజార్ కార్యవర్గ సభ్యుల ఎన్నికలు ఈ నెల 25న నిర్వహిస్తున్నట్లు ఎన్నికల అధికారి, డిప్యూటీ రిజిస్ట్రార్ సిహెచ్.మనోజ్‌కుమార్ తెలిపారు. ఈనెల 16 నుంచి 19 వరకు నామినేషన్ల ప్రక్రియ, 20న పరిశీలన అనంతరం అభ్యర్థుల జాబితా విడుదల చేయనున్నట్లు పేర్కొన్నారు. 21న నామినేషన్ల ఉపసంహరణ, అదే రోజు సాయంత్రం బరిలో నిలిచే వారి వివరాలు, అభ్యర్థులకు కేటాయించిన చిహ్నాలు వెల్లడిస్తామన్నారు. 25న ఉదయం 8 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు సంఘ కార్యాలయంలో ఎన్నికలు జరుగుతాయని, అనంతరం ఓట్ల లెక్కింపు, ఎన్నికల ఫలితాలు ప్రకటించనున్నట్లు శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

గంగాధర, జూలై 12: గోపాల్‌రావుపల్లి గ్రామ గొర్రెలు, మేకల పెంపకం దార్ల సహకార సంఘం కార్యవర్గాన్ని శుక్రవారం ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడిగా పోతరవేని రాజలింగు, అధ్యక్షుడిగా నాగారపు అనిల్, ఉపాధ్యక్షుడిగా నాగారపు రవీందర్, ప్రధాన కార్యదర్శిగా గుండుల్లి ఎల్లయ్య, కోశాధికారిగా నాగారపు రమేశ్, కార్యదర్శిగా గుండెల్లి హరీశ్, ప్రధాన సలహాదారులుగా పొట్ల మల్లేశం, అమ్ముల కొమురయ్య, పోతరవేణి కొమురయ్య, కడవ ఎల్లయ్య, అలువాల బాలు, కోఆప్షన్ సభ్యుడిగా మాదం శ్రీనివాస్ ఎన్నికయ్యారు. ఇక్కడ ఎన్నికల అధికారి వనజ, సంఘం జిల్లా అధ్యక్షుడు సత్యం యాదవ్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రవీందర్, మల్లేశం, వెంకటేశం, బాలు, మల్లేశం, తదితరులు ఉన్నారు.

పారమితలో ప్రపంచ పేపర్ బ్యాగ్ డే

కొత్తపల్లి, జూలై 12 : స్థానిక మంకమ్మతోటలోని పారమిత ఉన్నత పాఠశాలలో ఎన్‌సీసీ కాడెట్లు ప్రపంచ పేపర్ బ్యాగ్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వయంగా 100 పేపర్ బ్యాగ్‌లు తయారుచేసి నగరంలోని మంకమ్మతోట నుంచి గీతాభవన్ వరకు ర్యాలీగా వెళ్లి కిరాణా దుకాణాలు, మందుల షాపు, బుక్ స్టాల్స్‌కు పంపిణీ చేసి పేపర్ బ్యాగ్‌ల ప్రాముఖ్యతను వివరించారు. విద్యా సంస్థల అధినేత డా ఇనుగంటి ప్రసాదరావు ఎన్‌సీసీ కెడెట్లు, విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బాలాజీ, డా. జేఎస్ పరంజ్యోతి, డా. స్మృతి జాన్, పాఠశాల డైరెక్టర్లు ప్రసూన, రాకేశ్, రశ్మిత, అనుకర్ రావు, వినోదరావు పాల్గొన్నారు.

వాగేశ్వరిలో వీడ్కోలు వేడుకలు

తిమ్మాపూర్, జూలై 12: రామకృష్ణకాలనీలోని వాగేశ్వరి ఇంజినీరింగ్ కళాశాలలో ఎంసీఏ విభాగం ఆధ్వర్యంలో 'ది లాస్ట్ బైట్' పేరుతో నిర్వహించిన వీడ్కోలు వేడుకలు ఘనంగా జరిగాయి. నృత్యాలు, ఆటపాటలతో హంగామా చేశారు. సెక్రటరీ శ్రీనివాస్‌రెడ్డి, జాయింట్ సెక్రటరీ శ్రీనివాస్‌రెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

శ్రీ చైతన్యలో ఘనంగా స్వాగతోత్సవం

తిమ్మాపూర్, జూలై 12: ఎల్ఎండీ కాలనీలోని శ్రీ చైతన్య ఫార్మసీ కళాశాలలో ఫార్మ్ డీ ప్రథమ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు 'విన్‌సీల్ ఫిస్టా' పేరుతో ద్వితీయ సంవత్సరం విద్యార్థులు స్వాగతోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆటపాటలతో హోరెత్తించారు. అంతకుముందు విద్యాసంస్థల చైర్మన్ ముద్దసాని రమేశ్‌రెడ్డి జ్యోతిప్రజ్వలన చేసి, మాట్లాడారు. ప్రతీ విద్యార్థి చదువు పూర్తయ్యేసరికి ఉద్యోగం సాధించాలన్నారు. పలు కార్యక్రమాల్లో ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు లక్ష్మారెడ్డి మెమోరియల్ టాలెంట్ అవార్డులను అందజేసి అభినందించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ రాంనర్సింహారెడ్డి, హెచ్‌వోడీ అప్పారావు, అధ్యాపకులు పాల్గొన్నారు.

సౌరశక్తిని ప్రత్యామ్నాయంగా వినియోగించాలి

కమాన్‌చౌరస్తా, జూలై 12 : ప్రతి ఒక్కరూ సౌర శక్తిని వినియోగించడం ప్రారంభిస్తే పర్యావరణాన్ని కాపాడుకోగలమని పర్యావరణవేత్త సైక్లిస్ట్ పంకజ్ మెహ్తా అన్నారు. పర్యావరణంపై అవగాహన కల్పించేందుకు కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు నాలుగు వేల కిలోమీటర్ల మేర సైకిల్ యాత్ర చేపట్టిన ఆయన ఇందులో భాగంగా శుక్రవారం స్థానిక శ్రీ రాజరాజేశ్వర ప్రభుత్వ కళాశాలకు వచ్చారు. పర్యావరణ పరిరక్షణకు చేయాల్సిన కృషిని అధ్యాపకులు, విద్యార్థులకు వివరించారు. చిన్ని వయసులోనే పర్యావరణ పరిరక్షణకు పూనుకున్నందుకు ఆయనను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే రామకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ టీ రాజయ్య, స్టాఫ్ సెక్రటరీ డాక్టర్ ఏ శ్రీనివాస్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు,ఎన్‌సీసీ అధికారి విద్యార్థులు అభినందించారు.

జగన్నాథ రథయాత్రను విజయవంతం చేయాలి

కమాన్‌చౌరస్తా, జూలై 12: నగరంలోని కళాభారతి ఎదుట ఏర్పాటు చేసిన బలభద్ర సుభద్ర సమేత జగన్నాథ స్వామి సైకత శిల్పాన్ని శుక్రవారం కలెక్టర్ పమేలా సత్పతి ఆవిష్కరించి, ప్రత్యేక పూజలు చేశారు. ఈ నెల 15న కరీంనగర్‌లో నిర్వహించనున్న జగన్నాథ రథయాత్రకు ప్రజలంతా పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ క్రమంలో కలెక్టర్ పూరీ జగన్నాథస్వామి చరిత్ర తెలిపి క్రమంలో భావోద్వేగానికి గురయ్యారు. కార్యక్రమంలో రథయాత్ర నిర్వాహకుడు నరహరి ప్రభుజీ, స్థానిక కార్పొరేటర్ సర్దార్ రవీందర్ సింగ్, రథయాత్ర కమిటీ సభ్యులు డాక్టర్ ఎల్ రాజా భాస్కర్ రెడ్డి, చైర్మన్ కన్న కృష్ణ, కో చైర్మన్లు తుమ్మల రమేశ్ రెడ్డి, కోమల్ల రాజేందర్ రెడ్డి, కెప్టెన్ బుర్ర మధుసూదన్ రెడ్డి, కొమురవెల్లి వెంకటేశం, స్వామివారి సైకత శిల్పి శంకర్, ప్రజ్ఞాభారతి బాధ్యులు, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

వ్యాన్‌ను ఢీకొట్టిన ద్విచక్ర వాహనం

ఒకరి మృతి, మరొకరి పరిస్థితి విషమం

రాంనగర్, జూలై 12 : నగరంలోని కోతిరాంపూర్‌లో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు దుర్మరణం చెందగా, మరొకరు తీవ్ర గాయాలతో చికిత్స పొందుతున్నాడు. వన్‌టౌన్ పోలీసులు తెలిపిన ప్రకారం.. బొమ్మకల్ కృష్ణనగర్‌కు చెందిన పొలాడి సాయికుమార్ (26) మెడికల్ ఏజెన్సీలో ఉద్యోగం చేస్తున్నాడు. అతడి స్నేహితుడు కత్తెర్ల అరవింద్‌తో కలిసి శుక్రవారం తెల్లవారుజామున అల్గునూర్ నుంచి కరీంనగర్ వైపు వస్తుండగా కోతిరాంపూర్ బస్టాప్ సమీపంలో ఎలాంటి సూచిక లేకుండా నిలిపి ఉంచిన వ్యాన్ (టీఎస్02ఎఫ్‌డీ7281 నెంబర్)ను వెనుక నుంచి ఢీకొన్నారు. ఈ ఘటనలో సాయికుమార్ అక్కడికక్కడే మృతి చెందగా, అరవింద్‌కు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికుల సమాచారం మేరకు 108 సిబ్బంది అక్కడికి చేరుకొని అరవింద్‌ను చికిత్స కోసం దవాఖానకు తరలించారు. మృతుడి తండ్రి మహేందర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు వన్‌టౌన్ సీఐ సరిలాల్ తెలిపారు.

రక్తదాన శిబిరానికి స్పందన

కమాన్‌చౌరస్తా, జూలై 12: కందుల రాజన్న పటేల్ ప్రథమ వర్ధంతి సందర్భంగా కందుల రాజన్న పటేల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వావిలాలపల్లిలోని శ్రీరామ కాలనీలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయగా, 25 మంది యువకులు పాల్గొని రక్తదానం చేశారు. అనంతరం మొక్కలు నాటారు. కార్యక్రమంలో కాంగ్రెస్ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి పురుమళ్ల శ్రీనివాస్, 22వ డివిజన్ కార్పొరేటర్ గంట కళ్యాణి-శ్రీనివాస్, శ్రీరామ కాలనీ ప్రెసిడెంట్ కె.సంజీవరావు, ప్రధాన కార్యదర్శి జక్కుల దేవదానం, కందుల రాజన్న కుమారులు సాగర్ కందుల, సందీప్ కందుల, కాలనీ వాసులు పాల్గొన్నారు.

సహకార సంఘాల బలోపేతానికి కృషి

ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ

శంకరపట్నం, జూలై 12: కాంగ్రెస్ ప్రభుత్వం సహకార సంఘాల బలోపేతానికి తగిన కృషి చేస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పేర్కొన్నారు. శుక్రవారం గద్దపాక సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే పెట్రోల్ బంక్‌ను కేడీసీసీబీ చైర్మన్ కొండూరి రవీందర్‌రావుతో కలిసి పునర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సింగిల్ విండోలు రైతులకు బ్యాంకులు, పెంట్రోల్ బంక్‌లు, షాపింగ్ కాంప్లెక్స్‌లు, సీఎస్‌సీల ద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నాయని ప్రశంసించారు. కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు మాట్లాడుతూ, ఈ నెల 12న జిల్లాలో 42 పెట్రోల్ బంక్‌లను ప్రారంభిస్తున్నట్లు వెల్లడించారు. రైతు సభ్యులు సంఘాల సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో గద్దపాక సహకార సంఘం చైర్మన్ గుర్రాల తిరుపతిరెడ్డి, నోడల్ ఆఫీసర్ శ్రీనివాస్, కేశవపట్నం కేడీసీసీ బ్యాంక్ మేనేజర్ స్రవంతి, ఏవో ఆర్ శ్రీనివాస్, మాజీ జడ్పీటీసీ బత్తిని శ్రీనివాస్‌గౌడ్, సంఘం డైరెక్టర్లు, సభ్యులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

పెట్రోల్ బంకును ప్రారంభించి వాహనంలో పెట్రోల్ పోస్తున్న ఎమ్మెల్యే కవ్వంపల్లి

సైన్స్ ఉపాధ్యాయులు ప్రయోగాత్మకంగా బోధించాలి

కమాన్‌చౌరస్తా, జూలై 12: సైన్స్ ఉపాధ్యాయులు ప్రయోగాత్మకంగా బోధించాలని డీఈవో జనార్దన్ రావు సూచించారు. యూనిసెఫ్ సంస్థ సమగ్రశిక్షా తెలంగాణ సంయుక్త ఆధ్వర్యంలో హిందూస్థాన్ పెట్రోలియం సహకారంతో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని 125 పాఠశాలలకు సైన్స్ పరికరాలు సమకూర్చగా, వాటిపై ప్రభుత్వ ఉపాధ్యాయులకు సోలార్ పవర్ స్మార్ట్ క్లాస్‌లకు సంబంధించిన శిక్షణ తరగతులు శుక్రవారం స్థానిక ఫిల్మ్ భవన్‌లో నిర్వహించారు. కార్యక్రమానికి డీఈవో హాజరై మాట్లాడారు. ఈ నెల 15న స్థానిక మంకమ్మతోటలోని జీహెచ్ఎస్ ధన్గర్‌వాడీలో 'అటల్ టింకరింగ్ ల్యాబ్'పై కరీంనగర్, సిరిసిల్ల జిల్లాలోని ఉపాధ్యాయులకు జరుగబోయే ఒక రోజు శిక్షణ తరగతులకు సైన్స్ ఉపాధ్యాయులు హాజరు కావాలని సూచించారు.

ఆర్టీసీ డ్రైవర్ ఆత్మహత్యాయత్నం

- సస్పెండ్ చేశారనే మనోవేదనతో డిపో ఆవరణలో గడ్డి మందు తాగిన వైనం

తెలంగాణచౌక్, జూలై 12: జిల్లా కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో గల డిపో-1లో విధులు నిర్వర్తిస్తున్న సీనియర్ డ్రైవర్ మనోహర్‌రెడ్డి శుక్రవారం ఆత్మహత్యాయత్నం చేశాడు. వివరాలు ఇవి.. చిగురుమామిడి మండలం ఇందుర్తికి చెందిన మనోహర్‌రెడ్డి ఈనెల 7న విధులు నిర్వహించడానికి డిపోకు వచ్చాడు. రోజు వారీ తనిఖీలో భాగంగా విజిలెన్స్ అధికారులు నిర్వహించిన బ్రీత్ ఎనలైజర్ పరీక్షల్లో ఆల్కహాల్ పర్సంటేజ్ 21 శాతం రావడంతో అధికారులు అతడికి డ్యూటీ కేటాయించకుండా పక్కకు పెట్టారు. గురువారం విధుల నుంచి తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. శుక్రవారం డిపోకు వచ్చిన మనోహర్ రెడ్డి తనను సస్పెండ్ చేశారనే మనోవేదనతో డిపో ఆవరణలో గడ్డి మందు తాగాడు. గమనించిన సెక్యూరిటీ అధికారులు ప్రభుత్వ దవాఖానకు తరలించారు. చికిత్స పొందుతున్న మనోహర్ రెడ్డిని ఆర్టీసీ ఈడీ వినోద్‌కుమార్, ఆర్ఎం సుచరిత, డిప్యూటీ ఆర్ఎం భూపతిరెడ్డి పరామర్శించారు.

రోడ్డు ఇలా.. ప్రయాణం ఎలా?

కరీంనగర్‌లోని ముకరంపురలో పార్కు పక్కన ఉన్న రోడ్డును కాంట్రాక్టర్ తవ్వి మధ్యలోనే వదిలి వేయడంతో నీళ్లతో నిండి పోయింది. ఈ మార్గం గుండా వెళ్లే నగరవాసులకు ఇబ్బందిగా మారింది.

-స్టాఫ్ ఫొటోగ్రాఫర్, కరీంనగర్

बैंक ऑफ़ बड़ौदा బ్యాంక్ ఆఫ్ బరోడా

బ్యాంక్ ఆఫ్ బరోడా కరీంనగర్ శాఖ, 2-6-111, మార్కెట్ రోడ్, మున్సిపల్ ఆఫీస్ ఎదురుగా, కరీంనగర్-505 001, టెలిఫోన్: +91-878-2240310, 2232262, మెయిల్: karim@bankofbaroda.co.in, వెబ్‌సైట్: www.bankofbaroda.co.in.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2022లోని రూల్ 6(2) & 8(6) క్రింద అమ్మకం ప్రకటనకు ముందు నోటీసు (ప్రి సేల్ నోటీస్)

To: రుణగ్రహీత/ గ్యారంటార్స్/ తనఖాదారులు: 1) M/s వరలక్ష్మి సీడ్ ప్రాసెసింగ్ ప్లాంట్, యజమాని: శ్రీ ఈగ గట్టు మల్లయ్య & శ్రీ ఈగ గట్టు మల్లయ్య (రుణగ్రహీత), ఫ్లాట్ నెం.503, బ్లాక్ A, ఆదిత్య ఎన్‌క్లేవ్, ఇం.నెం. 10-1-36, సర్వే నెం. 1139/A, TV స్టేషన్ సమీపాన, రాంనగర్, కరీంనగర్-505001, **2) శ్రీ రెడ్డి రాజమల్లు అలియాస్ రెడ్డవేణి రాజమల్లు (గ్యారంటార్)**, ఇం.నెం. 1-95, నర్సింగాపూర్ మండలం, బోయినపల్లి, కరీంనగర్, తెలంగాణ-505524, **3) శ్రీ సీపల్లి రాజయ్య (గ్యారంటార్)** ఇం.నెం. 10-3-504/1, సర్వే నెం. 1349, జగిత్యాల రోడ్, రామ్‌నగర్, కరీంనగర్-505001, **4) శ్రీ మామిడి రవి (గ్యారంటార్ - హోమ్ లోన్)**, ఇం.నెం. 10-2-762, విద్యానగర్, కరీంనగర్-505001,

డియర్ సర్/ మేడం.

Re: సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ఆఫ్ సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (SARFAESI యాక్ట్, 2002) లోని రూల్ 6(2) మరియు/ లేదా రూల్ 8(6) క్రింద నోటీస్.

బ్యాంక్ ఆఫ్ బరోడా యొక్క అధీకృత అధికారియగు దిగువ సంతకందారు పైన తెలిపిన SARFAESI చట్టం, 2002లోని సెక్షన్ 13(2) క్రింద మరియు రూల్ 3తో చదువబడు సదరు చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని సదరు నోటీస్ తేదీ నుండి 60 రోజులలోగా సదరు నోటీస్ నిబంధనలలో సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించవల్సిందిగా **రుణగ్రహీత(లు)/ గ్యారంటార్(లు): M/s వరలక్ష్మి సీడ్ ప్రాసెసింగ్ ప్లాంట్ యజమాని: శ్రీ ఈగ గట్టు మల్లయ్య & శ్రీ ఈగ గట్టు మల్లయ్య (రుణగ్రహీత) శ్రీ రెడ్డి రాజమల్లు అలియాస్ రెడ్డవేణి రాజమల్లు (గ్యారంటార్), శ్రీ సీపల్లి రాజయ్య (గ్యారంటార్ మరియు శ్రీ మామిడి రవి (గ్యారంటార్ హోమ్ లోన్)** వారిని కోరుతూ 27.04.2021న **డిమాండ్ నోటీస్** జారీ చేశారు.

రుణగ్రహీత(లు)/ గ్యారంటార్(లు)/ కార్పొరేట్ గ్యారంటార్(లు) సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందునా, దిగువ సంతకందారు సదరు రూల్స్‌లోని రూల్ 4 మరియు /లేదా రూల్ 8తో చదువబడు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని దిగువ మరింత విపులముగా తెలిపిన ఆస్తి/ ఆస్తులు (ఇకమీదట సదరు ఆస్తులుగా రిఫర్ చేయబడును)ను **04.08.2021/06.08.2021** (స్వాధీనత ప్రకటన)న జప్తు చేసుకున్నారు/ స్వాధీనత చేపట్టినారు.

దిగువ సంతకందారు SARFAESI చట్టం, 2002లోని సెక్షన్ 13(4)(a) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని సదరు ఆస్తులను విక్రయించుట ద్వారా బ్యాంకు బకాయిలను రాబట్టుకోవాలని ఉద్దేశిస్తున్నారు. దిగువ మరింత వివరముగా తెలిపిన, బ్యాంకుకు తనఖాపెట్టబడిన/ చార్జ్ చేయబడిన సెక్యూర్డ్ ఆస్తులను ఈ నోటీస్ తేదీ నుండి 30 రోజుల కాలవ్యవధి గడిచిన తర్వాత ఏదేని తేదీన ఇ-వేలం ద్వారా ''ఎక్కడ ఏది ఉన్నది'' అక్కడ అది అలా'' ప్రాతిపదికన విక్రయించబడతాయని గమనించగలరు. ఇ-వేలం ద్వారా ఆస్తి/ ఆస్తుల వేలం వేయుటకు బ్యాంకు నిర్ణయించిన తర్వాత మీకు విడి బహిరంగ ఇ-వేలం ప్రకటన పంపబడును.

రుణగ్రహీత(లు)/గ్యారంటార్(లు)ల నుండి బ్యాంకుకు ఉన్న బకాయి: 04.08.2021 నాటికి **రూ. 8,04,912.27 (ఎనిమిది లక్షల నాలుగు వేల తొమ్మిది వందల పన్నెండు రూపాయల ఇరవై ఏడు పైసలు మాత్రమే) - శ్రీ ఈగ గట్టు మల్లయ్య పేరున హోమ్ లోన్ మరియు రూ. 1,02,67,203.78 - రూ.39,60,000/- (రాబట్టుకొన్న మొత్తం) = రూ.63,07,203.78 (అరవై మూడు లక్షల ఏడు వేల రెండు వందల మూడు రూపాయల డెబ్బై ఎనిమిది పైసలు మాత్రమే)** M/s వరలక్ష్మి సీడ్ ప్రాసెసింగ్ ప్లాంట్ యజమాని శ్రీ ఈగ గట్టు మల్లయ్య పేరున ప్లస్ 01.04.2021 నుండి వర్తింపుతో వడ్డీ మరియు చార్జీలు మొత్తాన్ని సదరు ఆస్తులను విక్రయించి రాబట్టుకోబడును. మీచే అమలు చేయబడిన సెక్యూరిటీ/ ఫైనాన్షియల్/ గ్యారంటీ అగ్రిమెంట్ నిబంధనలలో సదరు నోటీస్‌లో తెలిపిన మొత్తాలు చెల్లించవల్సిందిగా మీకు సూచించడమైనది.

సెక్యూర్డ్ ఆస్తులు/ తనఖా పెట్టబడిన ఆస్తి వివరాలు

స్థిరాస్తి/ స్థిరాస్తుల వివరణ:

ఐటం-A: సబ్-జిల్లా రిజిస్ట్రేషన్, కరీంనగర్ అధికారపరిధిలో, కరీంనగర్ సిటీ మున్సిపల్ కార్పొరేషన్ లిమిట్స్ పరిధిలో కరీంనగర్ టౌన్, రామ్‌నగర్ లొకాలిటీ, T.V. స్టేషన్ దగ్గరగల సర్వే నెం. 1139/A మొత్తంలో ఇం.నెం. 10-1-36 ఆవరణలో ''ఆదిత్య ఎన్‌క్లేవ్''కు సంబంధించిన 829.50 చ.గజాలు లేదా 696.78 చ.మీటర్ల మొత్తం విస్తీర్ణంగల భూమి, 35.00 చ.గజాల విస్తీర్ణపు భూమి అవిభాజ్య వాటా. **సరిహద్దులు: తూర్పు:** 30 అడుగుల వెడల్పు రోడ్, **పడమర:** బి.మల్లయ్య భూమి, **ఉత్తరం:** బిల్డర్స్ బ్లాక్-B, **దక్షిణం:** 30 అడుగుల వెడల్పు రోడ్.

ఐటం-B: సబ్-జిల్లా రిజిస్ట్రేషన్, కరీంనగర్ అధికారపరిధిలో, కరీంనగర్ సిటీ మున్సిపల్ కార్పొరేషన్ లిమిట్స్ పరిధిలో కరీంనగర్ టౌన్, రామ్‌నగర్ లొకాలిటీ, T.V. స్టేషన్ దగ్గరగల సర్వే నెం. 1139/A మొత్తంలో ఇం.నెం. 10-1-36 ఆవరణలో ''ఆదిత్య ఎన్‌క్లేవ్''కు సంబంధించిన ఈ ఫ్లాట్‌కు ఏర్పాటు చేసిన స్టిల్ట్ ఫ్లోర్‌లో 60.00 చ.అడుగుల కార్ పార్కింగ్ ఏరియా, దీనికి అదనంగా నాలుగవ అంతస్తులో RCC స్ట్రక్చర్ 799.00 చ.అడుగుల (కామన్ ఏరియా కలుపుకుని) విస్తీర్ణం, బ్లాక్-Aలో ఫ్లాట్ నెం.503. **సరిహద్దులు: ఉత్తరం:** కారిడార్, **దక్షిణం:** ఖాళీ, **తూర్పు:** ఖాళీ, లిఫ్ట్ మరియు తరువాత ఫ్లాట్ నెం.502, **పడమర:** మెట్లు, ఖాళీ మరియు తరువాత ఫ్లాట్ నెం.504.

తేది: 10-07-2024 **సం/- అధీకృత అధికారి & చీఫ్ మేనేజర్**
ప్రదేశం: కరీంనగర్ **బ్యాంక్ ఆఫ్ బరోడా**

యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్

వేలం కోసం బహిరంగ ప్రకటన -తాకట్టు బంగారు ఆభరణాల ఆస్తుల ఇ-వేలం కోసం బహిరంగ ప్రకటన

దిగువ ఖాతాలలో తాకట్టుపెట్టిన బంగారు ఆభరణాల బహిరంగ వేలాన్ని దిగువ తెలిపిన బ్రాంచ్ వద్ద యాక్సిస్ బ్యాంక్ నిర్వహించుటకు ప్రతిపాదించిందని నిర్దేశిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయడమైనది.

దిగువ తెలిపిన రుణగ్రహీతలు సెక్యూరిటీ నిమిత్తం బ్యాంక్ పేరున బంగారు ఆభరణాలు (బంగారు రుణ సౌకర్యం) తాకట్టుపై యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ నుండి రుణ సదుపాయాలను వినియోగించుకున్నారు. వినియోగించుకున్న బంగారు రుణ సౌకర్యం నిమిత్తం తమ బకాయి మొత్తాలను చెల్లించాల్సిందిగా రుణగ్రహీతలు/హామీదార్లను కోరుతూ రుణగ్రహీతలకు /హామీదార్లకు డిమాండ్ నోటీసులు జారీ చేశారు. అయితే రుణగ్రహీతలు/ హామీదార్లు బకాయి రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, తాకట్టు ఇన్‌వోక్ చేయుటకు బ్యాంక్‌కు తప్పనిసరి అయింది మరియు ఆస్తి షెడ్యూల్‌లో మరింతగా వివరించిన తాకట్టు బంగారు ఆభరణాలను '' ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే మరియు అక్కడ ఏమున్నదో అదే మరియు రీకోర్స్ పద్ధతి లేని విధంగా'' తేది: **23 జూలై 2024**న **మ. 12.30 గం. నుండి మ. 3.30 గం.** మధ్య (ఇ-వేలం సమయం) ఇ-వేలం అమ్మకం నిర్వహించుటకు ప్రతిపాదించబడినది.

రుణగ్రహీతలు & బకాయి మొత్తం వివరాలు:

క్ర.సం.	బ్రాంచ్ పేరు	రుణ A/c నం.	వినియోగదారు పేరు	బకాయి మొత్తం	డిమాండ్ నోటీస్ తేది	స్థూల బరువు	నికర బరువు
1	కోరుట్ల C2387 TG	xxxxxxxxxxx6640	మినిగ సుబ్బయ్య	57504	02 ఏప్రిల్ 24	16	14.25
2	కోరుట్ల C2387 TG	xxxxxxxxxxx6474	బత్తుల రాజేందర్	122988	28 ఫిబ్రవరి 24	30.07	29.46
3	జగిత్యాల	xxxxxxxxxxx6500	దుంపేట గంగవ్వ	41922	07 జూన్ 24	11.6	11.3
4	జగిత్యాల	xxxxxxxxxxx1400	సబ్బినవేణి మహిపాల్	100221	22 జూన్ 24	23.9	23.5
5	సిరిసిల్ల KRN TG	xxxxxxxxxxxxx0786	నక్క నాగరాజు	49319	15 మార్చి 24	13.51	11.76
6	సిరిసిల్ల KRN TG	xxxxxxxxxxxxx2016	తాటిపల్లి బాబు	87033	07 జూన్ 24	19.88	19.28
7	పెద్దపల్లి	xxxxxxxxxxxxx2063	పల్లెర్ల సంతోష్ కుమార్	91928	15 మార్చి 24	23.65	22.04
8	రామగుండం	xxxxxxxxxxxxx4618	గంధం శ్రీనివాస్	43179	07 జూన్ 24	9.08	8.98

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా ఖాతాను తొలగించుటకు/ వేలం తేదీని మార్చుటకు యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్‌కు అథారిటీ కలదు. వేలం ఆన్‌లైన్‌లో **https://gold.samil.in** (ఆన్‌లైన్ వెండార్ యొక్క వెబ్‌సైట్)లో మ. 12.30 గం. నుండి మ.3.30 గం. మధ్య(సమయం) నిర్వహించబడును. సవివరమైన నియమ నిబంధనల కొరకు వెబ్‌సైట్ **https://gold.samil.in** (ఆన్‌లైన్ వెండార్ యొక్క వెబ్‌సైట్)కు లాగిన్ కావలెను. **అధీకృత అధికారి,యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్**